నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023

MAHABUBABAD

పేజీలు : 12
PAGES




6లో

# హామీలకు జేజేలు

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

- కేసీఆర్ బీమా, రైతుబంధు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు ప్రకటనతో ఆనందం
- ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపై అధ్యయన కమిటీ
- కేసీఆర్ చెప్పిండంటే చేసితీరుతాడంటున్న జనం
- గ్రామాల్లో ఎక్కడ చూసినా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపైనే చర్చ

సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా, ఏ ఇద్దరిని పలకరించినా బీఆర్ఎస్ హామీలపై చర్చించుకుంటున్నారు. ప్రకటనలు వెలువడిన నాటి నుంచి సంబురాలు జరుపుకొంటున్నారు. సీఎం కేసీఆర్ చెప్పిండంటే కచ్చితంగా చేసి తీరుతాడని జనం నమ్ముతున్నారు. అర్హులైన మహిళలకు గౌరవ భృతి, కేసీఆర్ బీమా, సన్నబియ్యం, పేదలకు ఇండ్ల స్థలాలు, గిరిజనేతరులకు పోడు పట్టాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపై అధ్యయన కమిటీతోపాటు పలు హామీలు జనామోదం పొందుతున్నాయి. *- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 17*

## రైతుల మనిషి కేసీఆర్



కేసముద్రం : సీఎం కేసీఆర్ రైతుల మనిషి. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతలా ఆలోచించడు. మొదటిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల గోసను తీర్చేందుకు రైతుబంధు ద్వారా ఎకరానికి ఏటా రూ.8వేలు ఇచ్చిండు. దానిని రూ.10వేలకు పెంచిండు. ఇప్పుడు మూడోసారి అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.16 వేలు అందిస్తామని ప్రకటించడం సంతోషంగా ఉంది. అదునుకు డబ్బులు ఇవ్వడంతో పెట్టుబడి భారం తగ్గింది. మరణించిన రైతు కుటుంబానికి ప్రమాద బీమా రూ.5లక్షలు, వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడంతో మాకు ఎంతో మేలు జరుగుతున్నది. రైతుల కోసం నిత్యం ఆలోచిస్తున్న కేసీఆర్ సారుకు అండగా ఉంటం.

– నూనావత్ కిషన్, కల్వల

## మ్యానిఫెస్టోతో ప్రతిఒక్కరికీ మేలు



నర్సింహులపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

- ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా హామీలు
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

8



జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి, చిత్రంలో ఎంపీ కవిత, ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్, జడ్పీ చైర్‌పర్సన్ బిందు

# బీఆర్ఎస్‌దే విజయం

## ఆగం కావొద్దు.. ఆలోచించి ఓటెయ్యాలె..

- కాంగ్రెస్‌కు 11 సార్లు అవకాశమిస్తే ఏం చేసింది?
- ఒక్కచాన్స్ అంటూ మళ్లీ ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం.. పట్టుమని పదిమంది పేర్లు ప్రకటించలేని దుస్థితి బీజేపీది..
- నాడు 24లక్షల మందికే పింఛన్లు.. నేడు 45 లక్షల మంది..
- అధికారంలోకి రాగానే దశలవారీగా రూ.5,016కు పింఛన్ పెంపు
- 93 లక్షల మందికి రూ.5 లక్షల కేసీఆర్ బీమా
- పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్
- మంత్రి సత్యవతి రాథోడ్
- ప్రజల మనోభావాలకు అనుగుణంగానే మ్యానిఫెస్టో.. మహబూబాబాద్ ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత
- ప్రజల ఆశీస్సులతో మూడోసారి బరిలోకి..
- మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

8

ఎన్నికలొచ్చినయి ప్రజలు ఆగం కావొద్దు.. పని చేసింది ఎవలు.. మోసం చేసింది ఎవలని ఆలోచించి ఓటెయ్యాలె.. రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంలో మూడోసారి బీఆర్ఎస్‌దే విజయమని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మంత్రి పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దాదాపు 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెడితే.., ఈ ప్రాంతానికి వారు చేసిందేమీ లేదన్నారు. మళ్లీ ఒక్కచాన్స్ అంటూ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి దారుణంగా ఉందని, ఇప్పటి వరకు పట్టుమని పదిమంది పేర్లు కూడా ప్రకటించలేని దుస్థితిలో ఆ పార్టీ ఉన్నదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పేదలకు సన్నబియ్యం, దశలవారీగా పింఛన్లను రూ.5016కు పెంచుతామన్నారు. 93లక్షల మందికి రూ.5లక్షల బీమా, పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని మంత్రి వివరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న బీఆర్ఎస్ అభ్యర్థికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. - మహబూబాబాద్, అక్టోబర్ 17

## గురుకుల పాఠశాలలో ఎన్నికల కౌంటింగ్

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం
- 12 గంటల వరకు తుది ఫలితాల వెల్లడి

2



ఓట్లు లెక్కించనున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల